క్లుప్తంగా

కళకళలాడిన బీచ్‌లు



బీచ్‌లో సందర్శకుల సందడి

మొగల్తూరు: మండలంలోని కేపీ పాలెం, పేరుపాలెం బీచ్‌లు ఆదివారం సందర్శకులతో కిటకిటలాడాయి. ఇటీవల కాలంలో బీచ్‌కు వచ్చే వరి సంఖ్య తగ్గినా ఆదివారం ఎన్నికల సెలవుల నేపథ్యంలో పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చారు. వాతావరణం కూడా ఆహ్లాదకరంగా ఉండడంతో బీచ్‌కు వచ్చిన సందర్శకులు సముద్రస్నానం చేస్తూ గడిపారు. అనంతరం తీరంలోని ఆలయాలను సందర్శించుకున్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మొగల్తూరు : మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలి వచ్చారు. అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈఓ డి.రామకృష్ణంరాజు, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



గుమ్మలూరులో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పోడూరు: పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సోమవారం జరుగనున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ ఎం.మురళీకృష్ణ, ఎంపీడీఓ డి.సుహాసిని పరిశీలించారు. గుమ్మలూరు, వద్దిపర్రు, పోడూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ పక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ సుహాసిని విలేకరులకు తెలిపారు.

17 నుంచి కాళ్లకూరు వెంకన్న కల్యాణోత్సవాలు



కాళ్లకూరు ఆలయంలో పోస్టర్ విడుదల చేస్తున్న ఆలయ అధికారులు,అర్చకులు

కాళ్ల: కాళ్లకూరు గ్రామంలో స్వయంభూ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 17వ తేదీ శుక్రవారం నుంచి 25వ తేదీ శనివారం వరకు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎం అరుణ్‌కుమార్ ఆదివారం తెలిపారు.ఈ మేరకు ఆయన అధికారులు, అర్చకులు సిబ్బంది ఆలయ ప్రాంగణంలో కల్యాణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భీమవరం: శ్రీక్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత యుగాది తెలుగు క్యాలెండర్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక భీమవరం సభ్యుడు ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి రచించిన జ్ఞాన తెలుగు క్యాలెండర్‌లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికీ సరళమైన భాషలో అర్థం అయ్యే విధానంగా రూపొందించారన్నారు. ఇంకా అనేక విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగులు, నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకాల సారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత సారాంశం ఇందులో పొందుపర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.నాగేశ్వరరావు, లోకేష్, వాసుదేవరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదరాజు వైపే ప్రజల చూపు

- మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపు ప్రయాణంలో ముదునూరి
- నరసాపురం అభివృద్ధి చరిత్రలో చెరగని ముద్ర ప్రసాదరాజు
- రికార్డు స్థాయిలో రూ.3 వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు బీజం
- రూ.1543 కోట్ల సంక్షేమ పథకాలు
- ప్రచారంలో ముందడగు



నరసాపురంలో కొత్తగా నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రి



ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచార పర్వం ముగిసింది. సైలెంట్ పిరియడ్ అనంతరం ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. సోమవారం పోలింగ్ జరగనుంది. నరసాపురం అభివృద్ధి చరిత్రలోనే తనదైన ముద్రవేసిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రతిష్టాత్మకమైన నరసాపురం నియోజకవర్గం నుంచి మూడోసారి గెలిచేందుకు సమాయత్తమయ్యారు. రాష్ట్రంలో ఏ నియోజకర్గంలో జరగని విధంగా ఏకంగా రూ.3,197.54 కోట్ల ప్రాజెక్ట్‌లకు రూపకల్పన చేయించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయించిన ఘనతను ముదునూరి దక్కించుకున్నారు. శంకుస్థాపనలతో సరిపెట్టకుండా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన పనులన్నిటినీ పట్టాలెక్కించడం ఒక్క ముదునూరికే చెల్లిందనే నమ్మకం నియోజకవర్గ ప్రజల్లో పూర్తిగా ఉంది. ఇక సంక్షేమ పథకాల పరంగా నియోజకవర్గంలో ఏకంగా రూ.1545 కోట్లు మేర లబ్ధి డీబీటీ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లింది. 19 కిలో మీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం. అభివృద్ధికి అన్ని అవకాశాలు ఉన్న నరసాపురం నియోజకవర్గం గత టీడీపీ పాలకుల హయాంలో ఏ ముందడుగులేకుండా పోయింది. ఇప్పుడు నరసాపురం అభివృద్ధి అంటే ముదునూరి ముందు ముదునూరి తరువాత అనే విధంగా ఈ ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో వెలిగిపోయింది. ప్రారంభదశలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌లు అన్నీ ఆగిపోకుండా ముందుకు సాగాలన్నా, నరసాపురం నవశకానికి ఆటంకాలు రాకుండా ఉండాలన్నా ముదునూరి గెలుపును అనివార్యం చేసుకోవాలనే భావన ప్రజల్లో ఏర్పడింది. ఈ ఆలోచనే కూటమి నేతల్లో గుబులు రేపుతుంది.



నరసాపురం కాటన్‌పార్కు



వశిష్ట గోదావరిపై వంతెన నిర్మించనున్న ప్రాంతం

నియోజక అభివృద్ధి చరిత్రలో ఇవి మైలు రాళ్లు..

గోదావరిపై వశిష్ట వారధి, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ వంటి ప్రాజెక్ట్‌లు ఈ ప్రాంతంలో దశాబ్దాల ప్రజల కోరికలు. ఎన్నో ఏళ్లగా ఎన్నికల హామీలుగానే మిగిలిపోయిన ఈ ప్రాజెక్ట్‌లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ముదునూరి ప్రసాదరాజు తన కృషితో సాకారం చేశారు. రూ.490 కోట్లతో ఉభయగోదావరి జిల్లా వాసుల చిరకాల కోరికైన వశిష్ట వారధి నిర్మాణం, రూ.429.43 కోట్లతో వేములదీవి వద్ద హార్బర్ మరియు కార్గో పోర్ట్ నిర్మాణం, రూ.1400 కోట్లతో వాటర్‌గ్రిడ్ ప్రాజెక్ట్, రూ.332 కోట్లతో సరిపల్లిలో ఫిషరీస్ యూనివర్సిటీ, నాలెడ్జ్ పార్కు నిర్మాణం, రూ.133 కోట్లతో రుస్తుంబాధలో 220 కేవీ విద్యుత్, రూ.81.81 కోట్లతో మున్సిపల్ వాటర్ ప్రాజెక్ట్, రూ.220 కోట్లతో మున్సిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం, రూ.180.50 కోట్లతో మొల్లపర్రు, ఉప్పుటేరుపై రెగ్యులేటర్, బ్రిడ్జి, లాకు నిర్మాణం జిల్లా అభివృద్ధి చరిత్రలోనే మైలు రాళ్లు. ఈ పనులు కొన్ని ప్రారంభంకాగా, కొన్ని టెండర్ దశలో ఉన్నాయి. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ హయాంలో రూ.1543 కోట్ల సొమ్మును సంక్షేమ పథకాల రూపంలో లబ్ధిదారులకు అందించారు.

నియోజకవర్గానికి న్యూ లుక్

కొంతకాలంగా ఊరికి దూరంగగా ఉండి, కొత్తగా ఊరు వచ్చిన వారికి ఇది మన ఊరేనా అని ఆశ్చర్యపోయేవిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు ముదునూరి. రూ.3 కోట్లతో 14వ వార్డులో హిందూ శ్మశానవాటికను మహా ప్రస్థానంగా సకల సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. నిరుపయోగంగా ఉన్న పాత మున్సిపల్ ఓపెన్‌ఎయిర్‌థియేటర్‌ను పడగొట్టి దాని స్థానంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్లు చేసుకోవాడానికి వీలుగా రూ.4 కోట్లతో ఓపెన్ ఆడిటోరియం నిర్మించారు. రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న కాటన్ పార్కును రూ.1.38 కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది కొత్త అందం తీసుకొచ్చారు. రూ.13 కోట్లతో రుస్తుంబాదలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేశారు. రూ.4.80 కోట్లతో బస్టాండ్‌ను కార్పొరేట్ స్థాయిలో ఆధునికీకరించారు. బ్రిటీష్ కాలం నుంచి సమస్యగా ఉన్న కాళీపట్నం జమిందారీ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం, దర్భరేవు కంపెనీ భూముల సమస్యకు పరిష్కారం వంటివి దశాబ్దాల సమస్యలను తీర్చారు. రూ.35 కోట్లతో కోతకు గురైన ఏటిగట్ల అభివృద్ధి పనులు మరియు స్లూయిజ్‌ల నిర్మాణాలు పూర్తి చేసి వరద ముంపు సమస్యల నుంచి విముక్తి కలిగించారు. పేరుపాలెం బీచ్‌ను అబివృద్ధి చేసి రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకొచ్చారు.

ప్రచారంలో ప్రత్యర్థికి అందనంత ఎత్తులో..

కేవలం ఎన్నికల ప్రచారం అని కాకుండా గత ఐదేళ్ల నుంచి ప్రతీ గడపకూ అనేక సార్లు వెళ్లి పలకరించడంలో ముదునూరిది ప్రత్యేక శైలి. ఇక ఎన్నికల ప్రచారంలో కూటమి జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌కు అందనంత ఎత్తులో ప్రచారంలో దూసుకుపోయారు ముదునూరి. ముదునూరి కుటుంబం మొత్తం నియోజవర్గం నలుమూలలా ప్రచారం చేశారు. ముదునూరి తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్టీమర్ రోడ్డులో నిర్వహించిన బహిరంగ సభ సూపర్ సక్సెస్ వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో మరింత జోష్ నింపాయి. మండుటెండలో సీఎం సభకు వేలాదిగా రికార్డుస్థాయిలో జనం హాజరవ్వడంతో కూటమి కుదేలైంది. ఇక కూటమి తరపున టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిర్వహించిన సభలు వెలవెలబోయాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో ముదునూరి గెలుపు సునాయాసమని ఆయన మద్దతుదారులు అంటున్నారు.

పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- ఈవీఎంలతో పోలింగ్ బూత్‌లకు చేరుకున్న సిబ్బంది
- ఏర్పాట్లు పర్యవేక్షించిన ఆర్డీవో అచ్యుత్ అంబరీష్



పోలింగ్ నిర్వహణకు ఆర్టీసీ బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకుబయలుదేరుతున్న సిబ్బంది



వైఎన్ కళాశాల వద్ద పోలింగ్ సామగ్రి తరలింపు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న నరసాపురం ఆర్డీవో అచ్యుత్ అంబరీష్



నరసాపరంలో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద హడావిడి



తుది ఘట్టానికి సిద్ధం..ఈవీఎంలు. పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకుబయలు దేరుతున్న సిబ్బంది

నరసాపురం: నరసాపురం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబందించి పోలింగ్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నరసాపురం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 1,70,448 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 84,667 మంది, మహిళలు 85781 మంది ఉన్నారు. నరసాపురం మున్సిపాలిటీ, నరసాపురం మండలం, మొగల్తూరు మండలాల్లో మొత్తం 169 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 22 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మంచినీరు, విద్యుత్ సదుపాయాల విషయంలో తగిన చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా రోప్‌లు, వీల్‌చైర్స్ ఏర్పాటు చేశారు.

పోలింగ్ సామగ్రి పంపిణీ

వైఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రం వద్ద నుంచి సిబ్బందికి ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామగ్రిని పంపిణీ చేశారు. నరసాపురం ఆర్డీఓ ఎం.అచ్యుత్ అంబరీష్, ఎన్నికల పరిశీలకులు ఎం.దీప పర్యవేక్షణలో ఈ కార్యక్రమం సాగింది. మొత్తం 1180 మంది సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేయడానికి 16 కౌంటర్లు ఏర్పాటు చేశారు. సిబ్బందికి సామగ్రి అప్పగించి పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల ద్వారా పంపించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుతంగా సాగేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మొత్తం 48 బస్సులు ఏర్పాటు చేసి ఎన్నికల స్బిందిని, సామగ్రిని తరలించామని చెప్పారు. ఓలింగ్ తరువాత తిరిగి అదే బస్సుల్లో ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్స్‌కి చేరుస్తారని చెప్పారు. 16 రూట్లకు 16 మంది సెక్టార్ ఆఫీసర్స్‌ను నియమించామని చెప్పారు. ఒకసెక్టార్ అధికారిని రిజర్వ్‌లో ఉంచామన్నారు. పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని వివరించారు.

గ్రామాల్లో ఎన్నికల సందడి

నరసాపురం రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది సామగ్రిని కేంద్రాల వద్దకు వచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు ఇతర అంశాలను పరిశీలించుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బంది చేరుకుని ఏర్పాట్లు చేసుకుంటుండటంతో సందడి నెలకొంది.

ముదునూరి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం



చదలవాడ మెర్లిన్

నరసాపురం : ముదునూరి ప్రసాదరాజు గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ యూత్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ మెర్లిన్ పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గానికి లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నరసాపురానికి ముదునూరి మీద ఉన్న అభిమానం , ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యంతో పెద్ద ఎత్తున నిధులు ఇచ్చారన్నారు. మళ్లీ ముదునూరి ప్రసాదరాజును గెలిపించుకోవడం ద్వారానే నియోజకవర్గంలో అభివృద్ధి పరంపర కొనసాగుతుందని వివరించారు. ముదునూరి మంచి క్రమశిక్షణ కలిగిన వ్యక్తని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల విధానాలపైనే గానీ ఎప్పుడూ ఎవరినీ వ్యక్తిగతంగా చిన్నమాట కూడా అన్న సందర్భం లేదన్నారు. హుందాతనంతో కూడిన రాజకీయాలు చేయడంలో ముదునూరి తరువాతే ఎవరైనా అన్నారు. వశిష్ట వంతెన, ఫిషింగ్ హార్బర్, ఫిషరీస్ యూనివర్సిటీ లాంటి ప్రాజెక్టులు ముదునూరి ఐదేళ్ల పాలనలో మైలురాయిగా నిలుస్తాయని చెప్పారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 34 మంది ఎంపిక



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నరసాపురం: పట్టణంలోని శ్రీసూర్యా డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 34 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంఎస్‌సీ కంపెనీలైన స్కిల్ దునియా, స్టార్‌టెక్, టాలెంట్ సర్వీస్ సంస్థలు ఇంటర్వ్యూలు జరిపినట్టు కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ చెప్పారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ మాట్లాడుతూ అర్థమెటిక్, రీజనింగ్ సబ్జెక్ట్స్‌లో విద్యార్థులు పట్టు పెంచుకోవాలన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని, ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. స్కిల్ ఇండియా కంపెనీ సీఈవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం



ఈవీఎంలను సిబ్బందికి అందిస్తున్న ఆర్వో నారాయణరెడ్డి



పోలింగ్ సామగ్రి తీసుకోవడానికి సిద్ధమైన ఉద్యోగులు

పాలకొల్లు సెంట్రల్: ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. సోమవారం ఉదయం 7 గంటలకు ఎన్నికలు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. పాలకొల్లు 57వ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్ట్రాంగ్ రూమ్‌ను ఏర్పాటుచేశారు. ఆదివారం కళాశాల ప్రాంగణంలో స్ట్రాంగ్ రూమ్ వద్ద టెంట్‌లు ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి అందించాల్సిన ఈవీఎం యంత్రాలను బూత్‌ల వారీగా ఎంపిక, ఎమ్మెల్యేకు చెందిన ఎన్నికల యంత్రాలను అందించారు. నియోజకవర్గ అసెంబ్లీ బరిలో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం నియోజకవర్గంలో 1,95,057 మంది ఓటర్లకు గాను మహిళలు 99,309, పురుషులు 95,742, ఇతరులు 6 ఉన్నారు. ఇప్పటికే 2113 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు అలాగే 330 మంది హోమ్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆర్వో బీఎస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 190 పోలింగ్ స్టేషన్లు (పీఎస్)లు ఉన్నాయన్నారు. ఒక్కో పీఎస్‌లో ఒక పీఓ, ఒక ఏపీఓ, నలుగురు ఓపీఓలు కలిపి మొత్తం ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. 190 పీఎస్‌లో కలిపి మొత్తం 1140 మంది సిబ్బంది ఉండగా వీరికి మరో 114 మంది రిజర్వ్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మైక్రో అబ్జర్వర్‌లు 31, పోలీసులు 350 మంది ఉన్నారు. వీఆర్ఓ, వీఏఓలు కలిపి మొత్తం 2 వేల మంది సిబ్బంది పాల్గొన్నారన్నారు. ఎన్నికల్లో పాల్గొనాల్సిన సిబ్బందిలో పీఓలు 11, ఏపివోలు 13 , ఓపీఓలు 19 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం బీఎల్ఓల ద్వారా 190 పీఎస్‌ల పరిధిలో ఉన్న 1,95,057 మంది ఓటర్లకు ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేశామన్నారు. అసెంబ్లీకి నోటాతో కలిపి 16 మంది సభ్యులు ఉండడంతో బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్ ఒక్కొటి అందజేశారు. అలాగే పార్లమెంట్‌కు పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 21 మంది ఉండడంతో 2 బ్యాలెట్ యూనిట్లు, ఒక్కో వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్‌లు ఎన్నికల సిబ్బందికి అందించారు. పోలింగ్ స్టేషన్లకు వెళ్లే సిబ్బందికి రూట్ మ్యాప్ ప్రకారం ఆర్‌టీసీ బస్‌లు 16, ప్రైవేటు బస్‌లు 31, ఇవి కాక మినీ వ్యాన్‌లు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలకు పంపించారు. ముఖ్యంగా పట్టణంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మునిసిపల్ కమిషనర్ విజయసారథి, తహసీల్దార్ పి.మధుసూధనరావు పాల్గొన్నారు.



ఆచంటలో బ్యాలెట్ బ్యాక్సుల కోసం వేచి చూస్తున్న ఎన్నికల సిబ్బంది

ఆచంటలో..

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికలకు ఆచంట నియోజకవర్గంలో సర్వం సిద్ధం చేశారు. ఆచంట నియోజకవర్గంలో 1,80,017 మంది ఓటర్లు సోమవారం ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 187 బూత్‌లు ఉండగా వీరిలో పురుషులు 88,881 మంది, స్త్రీలు 91,132 మంది, 4గురు ఇతరులు ఉన్నారు. సీనియర్ సిటిజన్స్ 955 మంది, యువ ఓటర్లు 4,805 ఉన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ఆచంట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.స్వామినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఆచంటలో ఎంవీఆర్ జూనియర్ కళాశాల నుంచి ఏర్పాట్లు చేశారు. నియోజక వర్గంలో 187 పోలింగ్‌స్టేషన్లకు గాను 187 మంది ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. వీరితో పాటు 748 మంది పోలింగ్ అధికారులను నియమించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి మైక్రో అబ్జర్వరు, బూత్ లెవెల్ ఆఫీసరు, సహాయ సిబ్బందిని నియోమించారు. నియోజకవర్గంలో రిజర్వుతో సహా అసెంబ్లీకి 224 బ్యాలట్ యూనిట్లు, కంట్రోలు యూనిట్లు, పార్లమెంటుకు సంబంధి 445 బ్యాలెట్ యూనిట్స్, 224 కంట్రోలు యూనిట్లు కేటాయించారు. దీంతో పాటు వీవీ ప్యాట్లు అసెంబ్లీకి 243, పార్లమెంటుకు 243 కేటాయించారు. నియోజకవర్గంలో 19 మంది రూట్ ఆఫీసర్స్‌ను, నియోజకవర్గంలో బ్యాలెట్ బ్యాక్సులు, సిబ్బందిని తరలించడానికి 55 బస్సులను ఏర్పాటు చేశారు. వీరితో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 455 మంది పోలీసులను నియమించారు. ఆదివారం బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద 263 మంది సిబ్బంది విధులు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో రికార్డింగ్‌కు 35 మంది వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేశారు. ఈవీఎంల సమస్యల పరిష్కారానికి బెల్ ఇంజినీర్స్ పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

ఓటు వేసి ఆశీర్వదించండి

పాలకొల్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)


గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)


పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజక వర్గ ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం నిర్వహించే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనతో పార్లమెంట్ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. వ్యాపార రంగంలో స్థిరపడిన తాను ఊహించని పరిస్థితుల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా తీసుకుని ఆయన పేద వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితుడనై ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని గుడాల గోపి స్పష్టం చేశారు. పాలకొల్లు ఇన్‌చార్జ్‌గా గత 8 నెలల నుంచి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణంలోని అన్ని వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నానని వివరించారు. పాలకొల్లును మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు అన్ని పనులు పూర్తి చేసి ప్లాట్‌లు అప్పగిస్తానని హామీ ఇచ్చారు. పాలకొల్లు పట్టణంలోని మురుగు సమస్య పరిష్కరించడానికి ఇప్పటికే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వద్ద నిధులు మంజూరు కోసం ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించడానికి ఇంటింటికీ ఉచిత కుళాయి అందించేందుకు జలజీవన్ మిషన్ నిధులతో పనులు పూర్తికావస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్, ఇతర మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని వివరించారు. వైఎస్సార్-జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి కాలనీలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు గ్రామాల్లో అన్ని వర్గాల వారికి శ్మశాన వాటికలను లేక ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఆ సమస్యలన్నింటినీ దశల వారీగా పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తనకు ప్రజలకు సేవ చేసుకునేందుకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఎందరో మాతృమూర్తులు తనకు హారతులు పట్టి, పువ్వులు జల్లి స్వాగతించారని, వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆలోచించి ఓటెయ్యండి


పొత్తూరి బుచ్చిరాజు

యలమంచిలి: ప్రజలంతా గత ఐదేళ్లుగా ప్రభుత్వం చేసిన పనులను గుర్తించి ఓటెయ్యాలని వైఎస్సార్ సీపీ యలమంచిలి మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు కోరారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. జగనన్న అధికారం కోసం పాకులాడే వ్యక్తి కాదని, చేయగలిగినవే చెబుతాడని, చంద్రబాబు అడ్డదారిలోనైనా అధికారం చేజిక్కించుకోవాలని మోసపూరిత వాగ్దానాలను ఇస్తారని పేర్కొన్నారు. ఈ వ్యత్యాసాన్ని ప్రజలంతా గమనించి ఓటెయ్యాలని ఆయన కోరారు. వలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ పెట్టి అవినీతి రహితమైన పాలన అందించిన ఘనత జగనన్నది అని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి పాలకొల్లు ఎమ్మెల్యేగా గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)ని, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని బుచ్చిరాజు కోరారు.

వెంకమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం


వెంకమ్మ అమ్మవారు

యలమంచిలి: మేడపాడు గ్రామ దేవత వెంకమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారిని మంగళవాయిద్యాల మధ్య పుట్టింటికి తీసుకు వచ్చారు. పుట్టింటి వద్ద 15 రోజులపాటు అమ్మవారికి నిత్య నైవేద్యం సమర్పిస్తారు. ఈ నెల 26న అమ్మవారికి జాతర నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారు ఆలయ ప్రవేశం చేస్తారు. అప్పటి నుంచి ఐదు రోజుల పాటు తీర్థ ఉత్సవాలు జరుగుతాయి. చివరి రోజున మాంసాహారంతో అన్నసమారాధన నిర్వహించడంతో ఉత్సవాలు ముగుస్తాయని కమిటీ సభ్యులు వివరించారు.

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ


ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలి వచ్చారు. అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈఓ డి.రామకృష్ణంరాజు, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రంగనాథరాజు వెంటే ప్రభంజనం

- ప్రజా సేవ విషయంలో ప్రత్యేక గుర్తింపు
- ప్రభుత్వ సాయానికి తోడు సొంత సొమ్ముతో అభివృద్ధి పనులు
- శ్రీరంగనాథరాజు వెంటే అంటున్న జనం


ఆచంట మండలం అయోధ్యలంకలో ప్రజలతో మాట్లాడుతున్న శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారు. ఆపత్కాలంలో ఆదుకునే చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు అండగా ఉంటేనే ప్రజలను ఆదుకొంటారనే భావన నియోజకవర్గంలో పేద వర్గాల్లో నెలకొంది. 2019లో ఆచంటలో నియోజకవర్గంలో మాజీ మంత్రులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పితాని సత్యనారాయణలు పోటీ పడితే 12,883 ఓట్లు మెజారీతో శ్రీరంగనాథరాజు విజయం సాధించారు. మరోసారి ఇరువురు నాయకులుహోరాహోరీగా పోటీ పడుతున్నారు. విజయం కోసం శ్రీరంగనాథరాజుపై ప్రతిపక్ష పార్టీ ఎన్నో కుయుక్తుల, అవాస్తవాలు ప్రచారం చేసి విజయం సాధించాలని భావించినా ప్రజల మద్దతు శ్రీరంగనాథరాజు వైపే కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో రూ.1700 కోట్ల సంక్షేమం, రూ.700 కోట్లు అభివృద్ధి పనులు చేయడంతో ప్రజలు శ్రీరంగనాథరాజు వైపు ఉన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో పారదర్శకంగా అమలు చేసారు. ఎక్కడా రాజకీయ జోక్యం లేకుండా వలంటీర్లుతోనే చేయించడంతో ప్రజల్లో నమ్మకం ఏర్పడింది.


రూ. 25 కోట్లతో నిర్మించిన మార్టేరు- పిప్పర స్టేట్‌హైవే


మల్లిపూడి ఇందిరమ్మ కాలనీవద్ద గోస్తనీ నదిపై నిర్మించిన వంతెన

కరోనా సమయంలో ఆపన్న హస్తం

ముఖ్యంగా నియోజకవర్గంలో శ్రీరంగనాథరాజు శాసన సభ్యుడుగా విజయం సాధిస్తే ప్రజలకు అండగా ఉంటారన్న భావన సర్వత్రా నెలకొంది. కరోనా సమయంలో పెనుగొండ ఇతర ప్రాంతాల్లో రూ.60 లక్షల వ్యయంతో నిత్యావసర సరుకులు అందించి అండగా నిలిచారు. ప్రతిపక్ష నాయకుడు కరోనాలో ప్రజల వైపు కన్నెత్తి చూడలేదన్న విమర్శలు ఉన్నాయి. ఐదేళ్లలో గోదావరి వరదలు వచ్చిన ప్రతిసారీ ప్రభుత్వ పరంగానే కాకుండా, సొంత ఖర్చులతో బాధితులకు భోజన సదుపాయం కల్పించడంతో పాటు, పశువులకు దాణా కొరత రాకుండా ఏర్పాటుచేసి రైతులకు అండగా నిలిచారు.

పెనుగొండ, వడలి, సిద్ధాంతంల్లో శాంతిస్థాపన

గతంలో పెనుగొండ , వడలి, సిద్ధాంతంల్లో కుల విద్వేషాలు, వర్గ విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను విభజించి పాలించడంతో తరచూ అల్లర్లు జరుగుతుండేవి. శ్రీరంగనాథరాజు చొరవతో మూడు గ్రామాల్లో ఎక్కడా అల్లర్లు లేకుండా ప్రశాంతత నెలకొనడంతో ప్రజల్లో అనుకూల వాతావరణం కల్పిస్తుంది.

ప్రచారంలో ముందంజ

ఎన్నికల ప్రచారంలో శ్రీరంగనాథరాజు ముందుకు దూసుకుపోయారు. ఐదేళ్ల కాలంలో నాలుగు పర్యాయాలు ప్రతీ గడపకూ శ్రీరంగనాథరాజు వెళ్లి ప్రజల బాగోగులు ఆరా తీశారు. ప్రచారంలోనూ కిరాయి కూలీలకు అవకాశం లేకుండా కార్యకర్తలు, నాయకులు అండగా దూసుకెళ్లారు. ప్రతిపక్షం అధికంగా కిరాయి వ్యక్తులపైనే ఆధార పడ్డారన్న ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి.

నామినేషన్ ర్యాలీతోనే..

నామినేషన్ల ప్రక్రియతోనే ప్రతిపక్ష గుండెల్లో శ్రీరంగనాథరాజు గుబులు రేపారు. సుమారు 50 వేలమంది కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి దుమ్ము దులిపి జిల్లాలో అత్యంత భారీ ర్యాలీగా రికార్డు సాధించారు. దీంతో నామినేషన్ల నాటి నుంచి కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా గెలుపు దీమాతో ముందుకు సాగుతున్నారు.

రోడ్ల అభివృద్ధిలో ముందంజ

పెనుమంట్ర: నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు గెలుపు శ్రీరామరక్షగా నిల్వనున్నాయి. అభివృద్ధి విషయంలో నియోజకవర్గంలో రైతులను ప్రయాణికులకు దృష్టిలో పెట్టుకుని దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించడంలో ఆయన ఎనలేని కృషి చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాగానే రూ. 25 కోట్లతో నిర్మించి వెడల్పు చేసిన మార్టేరు-పిప్పర స్టేట్‌హైవే రోడ్డు, మార్టేరు- పెనుగొండ రోడ్డు రూ. 2 కోట్లతో నిర్మించిన బ్రాహ్మణచెర్వు-నవుడూరు రోడ్డు, రూ. 84 లక్షలతో నిర్మించిన జుత్తిగ- ఇరగవరం రోడ్డు, రూ 92 లక్షలతో నిర్మించిన సత్తారామేశ్వరం-వేల్పూరు రోడ్డు నిర్మాణ పనులే కాకుండా అనేక గ్రామాలలో అత్యవసరమైన రోడ్లను కూడా నిర్మించి గ్రామీణ ప్రాంత ప్రజల మన్ననలు అందుకున్నారు. ఈ రోడ్ల నిర్మాణాలతో ఆచంట మండలం నుంచి గణపవరం మండలం వరకు 30 వేల ఎకరాలు పంట భూమికి చెందిన 18 వేల మంది రైతులు పండించిన ప్రతి సీజన్‌లో లక్షా 23వేలు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సిద్ధం చేసుకోవడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

గుడాల గోపి వైపే పాలకొల్లు జనం చూపు

- ప్రచారంలోనూ బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- బీసీకి సీటివ్వడంపై ఆ వర్గంలో సంతోషం
- గుడాల గోపిని గెలిపించుకుంటామంటున్న బీసీలు


పాలకొల్లు పట్టణం వ్యూ

పాలకొల్లు సెంట్రల్: నియోజకవర్గంలో బీసీ కార్డు పనిచేసిందా అంటే ప్రజలు, వివిధ పార్టీల నాయకులు అవుననే అంటున్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఇప్పటి వరకూ ఓసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులే బరిలో దిగి విజయం సాధించారు. 2014లో బీసీ వర్గానికి చెందిన మేకా శేషుబాబు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. నియోజకవర్గంలో మళ్లీ పదేళ్లకు బీసీకి అవకాశం వచ్చింది. రాజ్యాధికారం దిశగా బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలకొల్లు 57వ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీప అభ్యర్థిగా గుడాల శ్రీహరిగోపాలరావును ఎంపిక చేశారు. ఈ ఎంపికపై నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన తమ బీసీ నాయకుడిని గుర్తు చేసుకుంటూ ఈ సారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు కంకణం కట్టుకున్నారు. బీసీ నాయకుడైన గుడాల శ్రీహరిగోపాలరావు ఎంపికతో టీడీపీ అభ్యర్థి నిమ్మల రామానాయుడు, తెలుగుతమ్ముళ్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. టీడీపీ నాయకులు శ్రీహరి గోపాలరావు సామాజికవర్గాల వద్దకు వెళ్లి మీరే టీడీపీకి అండ.. మీరు కుల పరంగా కాకుండా పార్టీ పరంగా ఆలోచించి తనను గెలిపించాలంటూ ప్రాధేయపడుతున్నారు. జగనన్న అందించే సంక్షేమ ఫలాలు చంద్రబాబు మాకు ఎప్పుడూ అందివ్వలేదని నిర్మొహమాటంగా చెబుతుండడంతో తెలుగు తమ్ముళ్లకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.

ఇవన్నీ ఎలా మరిచిపోతాం?

వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి పథకం ఇంటికే చేరుతుంది. ముఖ్యంగా పింఛన్లను ఇంటికి తీసుకు వచ్చి ఇవ్వడంతో వృద్ధులు, వికలాంగులు క్యూలైన్లో వేచి ఉండే బాధలు తప్పాయి. జగన్‌బాబు పథకాలను ఇంటికే అందిస్తున్నారు.. బాబు మాటలు నమ్మే పరిస్థితిలో తాము లేమని వృద్ధులు చెబుతుండడం గమనార్హం.

- అమ్మఒడి, విద్యా దీవెన, విద్యా వసతి వంటి పథకాలు అమలు చేయడంతో మా పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఎంతో సహాయ పడుతున్నాయి.
- ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ పాఠశాల అంటే చిన్నచూపు చూసే పరిస్థితి ఉంది. వాటిని నాడు నేడు ద్వారా కార్పొరేటు విద్యా సంస్థలకన్నా అత్యాధునికంగా తీర్చిదిద్ది తమకు కార్పొరేట్ విద్యలో చదువుతున్న భరోసా కల్పించిన ఘనత జగనన్నదే విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.
- వైద్య సహాయం కావాలంటే గతంలో మండల కేంద్రాలు లేదా పట్టణ ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చేది. నేడు దాదాపుగా అన్ని గ్రామాల్లో హెల్త్ సెంటర్లను ఏర్పాటుచేసి ఫ్యామిలీ డాక్టర్ అంటూ ఇంటింటికీ వైద్య సేవలు అందించడం జీవితంలో ఎన్నడూ చూడలేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
- వ్యవసాయంలో ఏ అవసరం వచ్చినా మండల కేంద్రాల వద్దకు వెళ్లి క్యూలైన్లలో వేచి ఉండే పరిస్థితి లేకుండా ప్రతి గ్రామంలో ఆర్‌బీకేలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలబడిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
- రేషన్ షాపులు వద్ద వేచి ఉండే అవసరం లేకుండా ఇంటింటికి రేషన్ పంపించి మాకు రేషన్ కష్టాలు లేకుండా చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ముక్తకంఠంతో చెపుతున్నారు.

అభివృద్ధి ఇలా

పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో జగన్ హయాంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి అద్వితీయం. పాలకొల్లు మండలంలో రూ.475 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం పనులు, పట్టణంలో రూ. 16.60 కోట్లతో 150 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, రూ.30 కోట్లతో 40 కి.మీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణం, పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడానికి రూ.60 కోట్లతో 135 ఎకరాలు భూమి కొనుగోలు, పట్టణం, శివారు ప్రాంతాలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా రూ.15 కోట్లతో నూతన ఫిల్టర్ బెడ్ నిర్మాణం, పదేళ్లుగా నిలిచిపోయిన మునిసిపల్ అతిథి గృహం రూ.50 లక్షలతో నిర్మాణం, నియోజకవర్గంలో రూ.5.73 కోట్లతో 27 హెల్త్ క్లినిక్‌లు, రూ.80 లక్షల వ్యయంతో పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం, రూ.68 కోట్లతో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం పనులు, రూ.33.30 కోట్లతో నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, రూ. 8.07 కోట్లతో 37 రైతు భరోసా కేంద్రాలు, రూ.46.55 కోట్లతో జలజీవన్ మిషన్ పనులు, ఇవి కాక డిబిటి ద్వారా సుమారు 3 లక్షల మంది లబ్ధిదారులు లబ్ధిపొందారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


గుమ్మలూరులో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పోడూరు: పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సోమవారం జరుగనున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ ఎం.మురళీకృష్ణ, ఎంపీడీఓ డి.సుహాసిని పరిశీలించారు. గుమ్మలూరు, వద్దిపర్రు, పోడూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ సుహాసిని విలేకరులకు తెలిపారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం


ఈవీఎంలను సిబ్బందికి అందిస్తున్న ఆర్వో నారాయణరెడ్డి


పోలింగ్ సామగ్రి తీసుకోవడానికి సిద్ధమైన ఉద్యోగులు


ఆచంటలో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌తో ఏఓలు, ఏపీవోలు

పాలకొల్లు సెంట్రల్: ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. సోమవారం ఉదయం 7 గంటలకు ఎన్నికలు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. పాలకొల్లు 57వ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్ట్రాంగ్ రూమ్‌ను ఏర్పాటుచేశారు. ఆదివారం కళాశాల ప్రాంగణంలో స్ట్రాంగ్ రూమ్ వద్ద టెంట్‌లు ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి అందించాల్సిన ఈవీఎం యంత్రాలను బూత్‌ల వారీగా ఎంపిక, ఎమ్మెల్యేకు చెందిన ఎన్నికల యంత్రాలను అందించారు. నియోజకవర్గ అసెంబ్లీ బరిలో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం నియోజకవర్గంలో 1,95,057 మంది ఓటర్లకు గాను మహిళలు 99,309, పురుషులు 95,742, ఇతరులు 6 ఉన్నారు. ఇప్పటికే 2113 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు అలాగే 330 మంది హోమ్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆర్వో బీఎస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 190 పోలింగ్ స్టేషన్లు (పీఎస్)లు ఉన్నాయన్నారు. ఒక్కో పీఎస్‌లో ఒక పీఓ, ఒక ఏపీఓ, నలుగురు ఓపీఓలు కలిపి మొత్తం ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. 190 పీఎస్‌లో కలిపి మొత్తం 1140 మంది సిబ్బంది ఉండగా వీరికి మరో 114 మంది రిజర్వ్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మైక్రో అబ్జర్వర్‌లు 31, పోలీసులు 350 మంది ఉన్నారు. వీఆర్ఓ, వీఏఓలు కలిపి మొత్తం 2 వేల మంది సిబ్బంది పాల్గొన్నారన్నారు. ఎన్నికల్లో పాల్గొనాల్సిన సిబ్బందిలో పీఓలు 11, ఏపీవోలు 13 , ఓపీఓలు 19 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం బీఎల్ఓల ద్వారా 190 పీఎస్‌ల పరిధిలో ఉన్న 1,95,057 మంది ఓటర్లకు ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేశామన్నారు. అసెంబ్లీకి నోటాతో కలిపి 16 మంది సభ్యులు ఉండడంతో బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్, కంట్రోల్ యూనిట్ ఒక్కోటి అందజేశారు. అలాగే పార్లమెంట్‌కు పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 21 మంది ఉండడంతో 2 బ్యాలెట్ యూనిట్లు, ఒక్కో వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్‌లు ఎన్నికల సిబ్బందికి అందించారు. పోలింగ్ స్టేషన్లకు వెళ్లే సిబ్బందికి రూట్ మ్యాప్ ప్రకారం ఆర్టీసీ బస్‌లు 16, ప్రైవేటు బస్‌లు 31, ఇవి కాక మినీ వ్యాన్‌లు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలకు పంపించారు. ముఖ్యంగా పట్టణంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మునిసిపల్ కమిషనర్ విజయసారధి, తహసీల్దార్ పి.మధుసూధనరావు పాల్గొన్నారు.


ఆచంటలో బ్యాలెట్ బ్యాక్సుల కోసం వేచి చూస్తున్న ఎన్నికల సిబ్బంది


ఆచంటలో బందోబస్తు కోసం వచ్చిన పోలీసు సిబ్బంది


ఆచంటలో పోలింగ్ కేంద్రాలకు తరలివెళుతున్న ఎన్నికల సిబ్బంది


గవరపేటలో ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో టెంట్ వేసిన దృశ్యం


శివదేవునిచిక్కాల జెడ్పీహైస్కూల్ ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు

ఆచంటలో..

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికలకు ఆచంట నియోజకవర్గంలో సర్వం సిద్ధం చేశారు. ఆచంట నియోజకవర్గంలో 1,80,017 మంది ఓటర్లు సోమవారం ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 187 బూత్‌లు ఉండగా వీరిలో పురుషులు 88,881 మంది, స్త్రీలు 91,132 మంది, 4గురు ఇతరులు ఉన్నారు. సీనియర్ సిటిజన్స్ 955 మంది, యువ ఓటర్లు 4,805 ఉన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ఆచంట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఆచంటలో ఎంవీఆర్ జూనియర్ కళాశాల నుంచి ఏర్పాట్లు చేశారు. నియోజక వర్గంలో 187 పోలింగ్‌స్టేషన్లకు గాను 187 మంది ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. వీరితో పాటు 748 మంది పోలింగ్ అధికారులను నియమించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి మైక్రో అబ్జర్వరు, బూత్ లెవెల్ ఆఫీసరు, సహాయ సిబ్బందిని నియోమించారు. నియోజకవర్గంలో రిజర్వుతో సహా అసెంబ్లీకి 224 బ్యాలట్ యూనిట్లు, కంట్రోలు యూనిట్లు, పార్లమెంటుకు సంబంధి 445 బ్యాలెట్ యూనిట్స్, 224 కంట్రోలు యూనిట్లు కేటాయించారు. దీంతో పాటు వీవీ ప్యాట్లు అసెంబ్లీకి 243, పార్లమెంటుకు 243 కేటాయించారు. నియోజకవర్గంలో 19 మంది రూట్ ఆఫీసర్స్‌ను, నియోజకవర్గంలో బ్యాలెట్ బ్యాక్సులు, సిబ్బందిని తరలించడానికి 55 బస్సులను ఏర్పాటు చేశారు. వీరితో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 455 మంది పోలీసులను నియమించారు. ఆదివారం బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద 263 మంది సిబ్బంది విధులు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో రికార్డింగ్‌కు 35 మంది వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేశారు. ఈవీఎంల సమస్యల పరిష్కారానికి బెల్ ఇంజినీర్స్ పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.ఆదివారం డిస్ట్రిబ్యూషన్‌ను ఆర్ఓతో పాటు, తహసీల్దార్లు ఐపీ శెట్టి, ఆర్‌వీవీ రోహిణీ దేవి, కె.లక్ష్మీ కల్యాణి, ఎంపీడీఓలు పి.నరసింహప్రసాద్, ఎస్.శ్రీనివాస్ దొర, పి.పద్మజ, డి.సుహాసిని, ఎలక్షన్ డీటీ ఎం.రాం ప్రసాద్‌రాజు పర్యవేక్షించారు.